ప్రజాశక్తి
శనివారం 2 నవంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములకు ఘన నివాళి

ప్రజాశక్తి -నెల్లూరు

అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ శుక్రవారం ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఆరాధ్యులు తెలుగు ప్రజాల కోసం, ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం తణ ప్రాయంగ త్యాగం చేసిన వారు అమరజీవి పొట్టిశ్రీ రాములు ఈ రోజు వారు చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ వారికీ ఘన నివాళి అర్పించారు. యువత పొట్టిశ్రీరాములు చూపిన మార్గాన్ని ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం చైర్మన్ బత్తిన శేఖర్, మాజీ అట్రాసిటీ సభ్యులు చౌటురు శ్రీనివాసులు, నాయకులూ సిరాజ్ ,షఫీ తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పించిన మేయర్

రైతన్న సాగుకు సమాయత్తమేనా..!

రైతాంగం రబీ పంటకు సమాయత్తం అవుతోంది.. ఖరీఫ్‌లో సాగునీటి సమస్య కారణంగా అతితక్కువ వరి సాగు చేశారు. తొలి పంట రబీ సాగుకు సోమశిలలో పుష్కలంగా నీరు అందుబాటులోకి వచ్చింది. జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పోయినా ఎగువ నుంచి వచ్చిన వరద కారణంగా సోమశిల జలాశయంలో 69 టిఎంసిల వరకు నీరు చేరింది. అధికారులు గత నెల 30న సోమశిల నుంచి నారు మళ్లకు నీరు విడుదల చేశారు. నవంబర్‌లో భారీ వర్షాలు, వరదలు వస్తాయనే భయం రైతుల్లో ఆందోళన కలిగిస్తుంది. సాగు విషయంలో ముందుకు వెళ్లాలా వద్దా అనే భయం వెంటాడుతోంది.

◆వర్షాలు, వరదల భయం
◆సోమశిల నుంచి నీటి విడుదల

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

జిల్లా రైతాంగం రబీ సాగుకు వెళ్లాలా, వద్దా అనే ఆందోళన రైతుల్లో కనిపిస్తోంది. ఖరీఫ్ (రెండో) పంటకు సోమశిల ప్రాజెక్టులో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేకపోవడంతో కేవలం 37,978 ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేశారు. గతంలో పోల్చుకుంటే అతి తక్కువ వరిసాగు ఇదే. అక్టోబర్‌లో శ్రీశైలం నుంచి భారీగా సోమశిల జలాశయానికి నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం సోమశిల జలాశయంలో సుమారు 68 టిఎంసిలు నీరు చేరింది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు మాత్రమే. ఎగువ నుంచి 21 వేల క్యూసెక్కుల నీరు వస్తుంది. ఇది ఇలానే కొనసాగితే మరో పదిరోజుల్లో 78 టిఎంసిల పూర్తి సామార్థ్యం చేరుకుంటుంది. 2024-25 రబీ పంటకు సుమారు 5.51 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారు. అధికారిక లెక్కల ప్రకారం పెన్నా డెల్టాలో 2.47 లక్షల ఎకరాలు, కనుపూరు కాలువలో 66 వేలు, కావలి కాలువ 1.24 లక్షలు, నార్ పీడర్ 72 వేలు, సౌత్‌పీడర్ 42 వేల ఎకరాలు వరి సాగు చేస్తారు. ఇందుకోసం భారీగా నీరు అవసరం ఉంటుంది. ప్రస్తుత నీటి లభ్యతను బట్టి అధికారులు గత నెల 30 నుంచి కిందకు నీటిని విడుదల చేస్తున్నారు. కనిగిరి, కనుపూరు, కావలి కాలువకు నీటి విడదల చేశారు. మిగిలిన వాటికి దశల వారీగా నీరు విడుదల చేస్తారు. మళ్లీ వర్షాలు, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తుం దని భావించి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. నారు మళ్ల కోసం ప్రస్తుత నీటిని వినియోగించుకోవాలని ఇరిగేషన్ అధికారులు కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు భూగర్భజలాలు భారీగా పెరిగాయి. పెన్నా, ఇతర నదుల్లో ఆశించిన స్థాయిలో నీరు రాకపోయినా సోమశిలలో ప్రస్తుతం సంతృప్తిగా నీటి నిల్వలున్నాయి. ఇవి మరింత పెరిగే అవకాశం ఉంది..

సోమశిల డ్యాం (ఫైల్ ఫొటో)

సాగుకు వెళ్లాలా..వద్దా..!

ఇరిగేషన్ అధికారులు కనిగిరి, కావలి, కనుపూరు కాలువకు నీరు విడుదల చేశారు. మిగిలిన వాటికి ఇవ్వడానికి సమాయత్తం అవుతున్నారు. రైతులు రబీకు అవసరమైన నారుమళ్లు పోసుకోవాలని సూచిస్తున్నారు. జిల్లాలో ప్రతేడాది సెప్టెంబర్,అక్టోబర్, నవంబర్‌లలో భారీ వర్షాలు, వరదలు వస్తాయి. అక్టోబర్‌లో తుపాన్ వచ్చినా పెద్దగా వర్షాలు పడలేదు. నవంబర్‌లో తుపాన్, వర్షాలు వచ్చే అవకాశం ఉంది. ప్రతేడాది వరదలు, భారీ వర్షాలు కారణంగా నారుమళ్ల దెబ్బతిని రైతులు భారీగా నష్టపో తున్నారు. మళ్లీ విత్తనాలు అందడంలేదు. అందుకే నీరు విడుదల చేసినా రైతులు ఆందోళనలో ఉన్నారు. ఒక వేళ ఇప్పుడే నారుమళ్లు పోస్తే, భారీ వర్షాలు, వరదలు వస్తే పరిస్థితి ఏమిటనే భయాందోళనలో ఉన్నారు. ఈ మాసం ముగిసిన తరువాత నారుమళ్లు పోయడానికి కొందరు సమాత్తయం అవుతుండడగా కావలి ప్రాంత రైతులు మాత్రం నారుమళ్లు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ అధికారులు మాత్రం సాగుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతుల నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

ఎరువుల షాపులో తనిఖీ

ప్రజాశక్తి-లింగసముద్రం: మండల కేంద్రమైన లింగసముద్రంలోని ఎరువుల దుకాణాన్ని కందుకూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనసూయ శుక్రవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను స్టాక్ ను పరిశీలించారు. ఎరువులు విత్తనాలు కొనేటప్పుడు బిల్లులు తీసుకోవాలని రైతులకు సూచించారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు గాని ఎరువులు గాని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనుమతులున్న డీలర్ దగ్గరే ఎరువులను విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులు దీనిని గుర్తించాలని చెప్పారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-నెల్లూరు : భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, ఆధునిక భారత దేశ రూపశిల్పి, ఐక్యభారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సర్దార్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం ఐక్యతా దినోత్సవం సందర్భంగా దేశ సమగ్రతను, సార్వభౌ మత్వాన్ని కాపాడుతామని విద్యార్థులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, కలెక్టరేట్ ఎ.ఒ.విజయ్ కుమార్, పలువురు అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఎం సీనియర్ నేత మృతి

..చిమట గణపతి పార్టీకి సుదీర్ఘ సేవలు
..సిపిఎం రాష్ట్ర కార్యదర్శి విఎస్ఆర్ నివాళి

ప్రజాశక్తి-కావలి

అతి చిన్న వయసులో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చేరి, చీలికల తరువాత మార్క్సిస్టు పార్టీ నెల్లూరు జిల్లా కావలి తాలూకా కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యునిగా పనిచేసిన చిమటా గణపతి(87) ఈ రోజు ఉదయం విశాఖపట్నంలో వృద్ధాప్యంతో చనిపోయారు. ఆయన చివరి జీవితంలో విశాఖపట్నంలోని కుమారుడి దగ్గర ఉన్నారు. చిమట సుబ్బయ్య రామసీతమ్మ దంపతులకు 1937 ఆగస్టు10న జన్మించారు. ఆయన స్వగ్రామం సాయిపేట. ప్రాథమిక విద్య, డిగ్రీ కావలి జవహర్ భారతిలో పూర్తి చేశారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో తొలితరం సాయిపేట నాయకులు దామాచెంచయ్య, పొందూరు వెంకటయ్యలతో పాటు యువజన సంఘం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ సభ్యత్వం పొందారు. 1960లో జరిగిన భూమి శిస్తు, అధిక ధరల వ్యతిరేక పోరాటంలో అరెస్టు అయి మూడు నెలలు జైలు జీవితం గడిపారు. పార్టీ చీలికల అనంతరం మార్క్సిస్టు పార్టీ వైపు నిలిచి ఆనాటి నక్సలైట్ల దాడులను కూడా ఎదుర్కొని ధృఢంగా నిలబడ్డారు. ఎమర్జెన్సీలో కొద్ది కాలం రహస్య జీవితం గడిపారు. రైల్వే సమ్మె సందర్భంగా బిట్రగుంట ఉద్యమానికి గట్టి మద్దతు దారునిగా నిలబడ్డారు. కావలి రైతాంగ అఖిలపక్ష ఉద్యమానికి సారథిగా నిలిచారు. అన్నింటినీ మించి కావలి జవహర్ భారతి కాలేజీ విద్యార్థి ఉద్యమాన్ని అంటిపెట్టుకుని విద్యార్థి రంగానికి అనేక మందిని పూర్తి కాలం కార్యకర్తలుగా ప్రోత్సాహించి పంపించారు. సిపిఎం ప్రస్తుత పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావులకు కూడా అలా వచ్చిన వారిలో ఉన్నారు. తా లూ కాలో జరిగిన భూ పోరాటాలలో ఆయన పాత్ర కీలక౦గా ఉంది. ఆయన పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా ఉన్నా అలవెన్సు తీసుకోలేదు. భూమిపై వచ్చే ఆదాయంతోనే బతి కారు. 1980లో ఆయన వ్యక్తిగత కారణా లతో పార్టీ పూ ర్తి కాలం కార్తగా, తాలూకా కార్యద ర్శిగా, జిల్లా కమిటీ సభ్యునిగా బాధ్యతల నుంచి వైదొలిగారు.**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సంతాపం**కావలి పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ చిమటా గణపతి మృతి పట్ల సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. వారి కుమారుడు విప్లవ కుమార్‌తో ఫోన్లో మాట్లాడుతూ ఆయన కృషిని కొనియాడారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు.

చిమట గణపతి ఫైల్‌ఫొటో

సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

కావలి పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ చిమటా గణపతి మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.పార్టీకి ఆయన చేసిన సేవలు మరువరానివని కొనియాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, జొన్నలగడ్డ వెంకమరాజు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్‌కుమార్, మూలె వెంగయ్య, తుళ్లూరు గోపాల్, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులుపాటూరు రామయ్య, గండవరపు బాలకృష్ణారెడ్డి, పి.శ్రీరాములు, టి.మాల్యాద్రి,పెంచలయ్య, రావిమాల్యాద్రి, గడ్డం మాల్యాద్రి, తుమ్మల వెంకయ్య, ఉప్పాల ఎల్లయ్య, తదితరులు నివాళు లర్పించారు.

సభ్యత్వాలతో సంఘం బలోపేతం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:సభ్యత్వ నమోదు కార్యక్రమంతో భవన నిర్మాణ కార్మిక సంఘం మరింతగా బలోపేతం చెందుతుందని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని నరుకూరులో భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్లాడి గోపాల్, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు మాట్లాడుతూ కేరళ, తమిళనాడు తరహాలో భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభు త్వం సంక్షేమ పథకాలు రూపంలో వినియోగించిన భవ న కార్మికుల 1600 వందల కోట్ల రూపాయల భవన ని ర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని వాళ్లకే కేటాయించాలని కోరారు. పెండింగ్‌లోని భవన నిర్మాణ కార్మి కుల గుర్తింపు కార్డులు విడుదల చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల పని ప్రదేశానికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం టిపి గూడూరు మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నం పుట్టయ్య, మారుబోయిన వెంకట శేషయ్య, టిపి గూడూరు సిపిఎం మం డల కమిటీ సభ్యులు వేగూరు వెంకయ్య, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురా మయ్య, భవన యజమాని సుబ్బురెడ్డి, మేస్త్రి ఆకుల రఘు, ఆకుల సునీల్, రవి పుల్లమ్మ, సెంట్రింగ్ మేస్త్రి, కూలీ లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భ.ని.కా .నాయకులు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కృష్ణపట్నం గ్రామపంచాయతీలోని ఆర్యాట్‌పాలెంలో శుక్రవారం అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అదాని ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. డాక్టర్ సహర్ష న్ అధ్వర్యంలో పలువురికి పరీ క్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

పంట కాలువలకు పూడికలు తీయించాలి

ప్రజాశక్తి-నెల్లూరు:సోమశిల జలాశయంలో పుష్కలంగా నీరు ఉన్నా, పొలాలకు నీరందే మార్గాలు సరిగా లేవని ప్రభుత్వం స్పందించి పంట కాలువల పూడికలు యుద్ధ ప్రాతిప దికన పూర్తిచే యాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. బాలాజీ నగర్ లోని డాక్టర్ రామచ ంద్రారెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ రైతు సంఘం నేతలు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోమశిల రిజర్వాయరు పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు, ఇప్పటికే సుమారు 68.5 టిఎంసిల నీరు చేరిందన్నారు. ఇంకా పైనుంచి ప్రవాహం కొనసాగుతుందని, నవంబరులో వర్షాలు పడి నీటిప్రవాహం కొనసాగే అవకాశం ఉందన్నారు.రిజర్వాయరు నిర్మించి 40సం పూర్తవుతున్నా, కాలువలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. సాగు విస్తీర్ణం 4.29 లక్షల ఎకరాల నుండి సుమారు 8 లక్షలకు పెరిగిందన్నారు. దానికి తగ్గినట్లు కాలువల నిర్వహణ,రిపేర్లు సరిగా లేవని వాపోయారు. ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసినప్పటికీ కాలువలు పూడికలు తీయని కారణంగా పైర్లకు నీరు అందే పరిస్థితిలేదన్నారు. రిజర్వాయరు నిండిన కారణంగా రైతులు పైర్లు పెట్టుకోవాలని అత్రుతతో ఉన్నార న్నారు."అంగట్లో అన్ని ఉన్నా అల్లుడునోట్లో శని" ఉన్న చందంగా ఉందన్నారు. అధికారులు స్పందించిప్రభుత్వం కాలువల పూడికలు యుద్ధప్రా తిపదికన పూర్తిచేయాలన్నారు. ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు (ఐఎబి) సమావేశం త్వరగా జరిపి, నీటి పంపిణీ విధానాని నిర్ణయించి రైతులు పైర్లుపెట్టుకొనుటకు నీరు అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.శ్రీరాములు, మూలివెంగయ్య, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, గండవరపు శీనయ్య, బి.రఘురామయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

శ్రీపొట్టి శ్రీరాములకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం చేసిన ప్రాణత్యాగం తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు 58 రోజులు నిరాహార దీక్షను చేసి ప్రాణాలను త్యాగం చేశారన్నారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, పబ్బిశెట్టి వరదరాజా, తాతా లక్ష్మీనారాయణ, కోట కిషోర్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, చక్కా వెంకట కేశవరావు, కోట వెంకట నరసింహ, బొగ్గవరపు సత్యనారాయణ, ఇస్కాల మధు, గుర్రం అల్లూరయ్య పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కందుకూరు:ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కందుకూరు వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్త అమరజీవి త్యాగం తెలుగు జాతి ఎప్పటికీ మర్చిపోదు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,జెసిఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, కృష్ణ బలిజ పాశం.కొండయ్య, గణేషం గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వైసిపి కార్యాలయంలో

సోమశిల నీటిని రాళ్లపాడుకు తీసుకొస్తా

ప్రజాశక్తి-లింగసముద్రం:రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల నుంచి రావాల్సిన నీటిని తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఆయకట్టు రైతాంగానికి వీటిని అందిస్తానని కందుకూరు శాసనసభ్యులు చెప్పారు.శుక్రవారం రాళ్లపాడు ప్రాజెక్టు గెస్ట్ హౌస్ వద్ద ఆయకట్టు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రాజెక్టులో ప్రస్తుతం 17 అడుగుల నీరు ఉందని, ఆయకట్టు కింద ఉన్న రైతులు నారుమళ్లకు నీరు విడుదల చేయుటకు అధికారులతో చర్చించి తేదీ నిర్ణయిస్తామని తెలిపారు.ఈ సీజన్లో రాళ్లపాడు ప్రాజెక్టు కింద ప్రతి రైతూ పొలానికి నీరందించే బాధ్యతను తీసుకుంటానని చెప్పారు.సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు కేటాయించిన 1.5 టిఎంసి నీరు కచ్చితంగా ప్రాజెక్టుకు చేరేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులు అందరి సహకారంతో గత ఐదేళ్లలో సాగుకు నోచుకోని ఆయకట్టు రైతు పొలాలకు కూటమి ప్రభుత్వంలో నీరు అందించి వరి పంట పండించేందుకు రైతుల కళ్లల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తానన్నారు.గత ప్రభుత్వంలో ప్రాజెక్టు వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, సోమశిల నుంచి మనకు రావాల్సిన నీటి వాటాను కూడా సక్రమంగా ప్రాజెక్టుకు తీసుకురాలేకపోయారన్నారు. ప్రాజెక్టుపై సరైన పర్యవేక్షణ లేక ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని కనీసం కాలువల్లో పూడిక కూడా తీయలేకపోయారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇరిగేషన్ శాఖ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రుల సహకారంతో ప్రాజెక్ట్ నిర్వహణకు 36 లక్షల రూపాయలు నిధులు విడుదల చేశారన్నారు. ప్రస్తుతం రాళ్లపాడు ఎడమ, కుడి కాలువలలో పూడిక,జంగిల్ క్లియరెన్స్ పనులు రెండు రోజుల్లో పూర్తవుతాయని తెలిపారు.ప్రస్తుతం ప్రాజెక్టు పర్యవేక్షణకు 8 మంది లస్కర్ లను నియమించామన్నారు.సోమశిల ప్రాజెక్టు నుంచి మనకు రావాల్సిన వాటా 1.5 టిఎంసి నీటిని ప్రాజెక్టుకు నింపే బాధ్యతను సోదరుడు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో ఉత్తర కాలువపై ఎటువంటి అడ్డంకులు లేకుండా త్వరగతిన ప్రాజెక్టుకు నీరు చేరే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.సోమశిల ప్రాజెక్ట్ నుంచి రాళ్లపాడు ప్రాజెక్ట్ కు నీరు చేరే ఉత్తర కాలువపై అధికారులు ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ ప్రాజెక్టుకు రోజుకు ఎంత మొత్తంలో నీరు చేరుతుందో వివరాలను తమకు తెలపాలని ఎమ్మెల్యే అధికారులు సూచించారు.కందుకూరు నియోజకవర్గం వర్షాధారిత ప్రాంతం కావడంతో ప్రాంతం కావడంతో తాగు, సాగు నీరు ఇబ్బంది లేకుండా వెలుగొండ ప్రాజెక్ట్ నుంచి మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు వచ్చేలా ప్రయత్నిస్తామని తెలిపారు.కలిగిరి మండలం జిర్రావారిపాలెంలో గ్రామం వద్ద సోమశిల ప్రాజెక్ట్ నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు నీరు ప్రవహించే ఉత్తర కాలువపై నీటి ప్రవాహం సక్రమంగా జరగటం లేదని ఆయకట్టు రైతుల ద్వారా తెలుసుకొని, ఇటీవల ఎమ్మెల్యే సొంత నిధులతో పైపు కల్వర్టు నిర్మాణం, మట్టి పూడికను తీయించి ప్రాజెక్టుకు నీరు సక్రమంగా చేరేందుకు తీసుకున్న చర్యలపై రాళ్లపాడు ఆయకట్టు రైతులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు సమావేశంలో గ్రామాల వారీగా రైతుల అభిప్రాయాన్ని తీసుకున్నారు. ఆయకట్టు పరిధిలోని గ్రామాల రైతులందరూ నీటిని విడుదల చేయాలని కోరారు.సమావేశంలో ప్రాజెక్టు డీఈలు వెంకటేశ్వరరావు, మధు, కందుకూరు, వింజమూరు వ్యవసాయ శాఖ ఏడిఏలు, రాళ్లపాడు ప్రాజెక్ట్ గ్రామ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

'ప్రకాశం'లో ఎంఎల్‌సి శ్రీకాంత్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-కందుకూరు: దీపావళి పండుగ దినోత్సవ సందర్భంగా కాలేజీకి వచ్చిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ప్రధాన ద్వారం వద్ద 1000 వాలా, చిచ్చుబుడ్లు, షాట్ లు వెలిగించి శ్రీకాంత్ ను ఆహ్వానించారు. తదనంతరం బాలికల హాస్టల్ గేట్ వద్ద వివిధ రకాల టపాసుల దివ్య కాంతులతో వసతి గృహ ఆవరణలోకి తీసుకెళ్లారు. రామయ్య- ధనలక్ష్మి దంపతులకు, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ శ్రీనివాసులకు, ఫస్ట్ యర్ లెక్చరర్లు జి. ప్రసాదు, బాల బ్రహ్మచారీలను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, ఎఒ దాసరి కొండలరావు పాల్గొన్నారు.



టపాసులు కాల్చుతూ శ్రీకాంత్‌కు స్వాగతం

జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో అదాని స్కూల్‌కు రెండవ స్థానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కలాం ఫౌండషన్ నిర్వహించిన జాతీయ సైన్స్ కాంగ్రెస్ పోటీలలో అదాని వరల్డ్ స్కూల్ రెండవ స్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల శుక్రవారం వెల్లడించారు. ఆరు నుంచి ఎనిమిదవ తరగతులకు వర్కింగ్ మోడల్ కేటగిరిలో జాతీయ స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో అదానీ వరల్డ్ పాఠశాలకు చెందిన రుషాన్, మోహి నేష్, జతిన్ లు రెండవ స్థానాన్ని సొంతం చేసుకున్నారని తెలిపారు. ఈ జాతీయ స్థాయి పోటీలలో వంద పాఠశాలలు పోటీ పడగా అందులో అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు అర్డినో, ఆల్ట్రా సోనిక్సె సె న్సర్ని ఉపయోగించి తయారు చేసిన స్మార్ట్ బ్లైండ్ స్టిక్ అద్భుతమైన పనితీరు ప్రశంసలందుకున్నారు. దీనికి మెంటర్ గా నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయులు అభిషేక్ హెచ్ఎం సత్యనారాయణ సిరియాల అభినంద న లు తెలియజేశారు.

-ఐక్యతా దినంలో పాల్గొన్న విద్యార్థులు

టిఆర్ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యత దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు:అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహింపబడే ఐక్యత దినోత్సవంను టి.ఆర్.ఆర్.ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సమావేశంలోకళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు మాట్లాడుతూదేశ ఐక్యతకు, సమగ్రతకు కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.చరిత్ర అధ్యాపకులు డాక్టర్. రామాంజనేయులు సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను గూర్చి విపులంగా వివరించారు. కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ కరుణ కుమార్,తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె. సుజాత , విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ నూతన ఇఒగా కార్తీక్

ప్రజాశక్తి-కందుకూరు: గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి ఆలయ నూతన ఇఒగా పి. కార్తీక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇఒగా పనిచేస్తున్న పి.కృష్ణవేణి సింగరాయకొండకు బదిలీపై వెళ్లారు. ప్రకాశం జిల్లా గుంటిగంగ ఈవోగా పనిచేస్తున్న పి. కార్తీక్ బదిలీపై ఇక్కడికి విచ్చేశారు. ఆలయ అర్చకులు నూతన ఇఒకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రం, వేద ఆశీర్వచనం అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇఒ కార్తీక్ మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా అమ్మవారికి జరిగే కైంకర్యాలన్ని వైభవంగా జరిపిస్తానని తెలిపారు.

బాధ్యతలు తీసుకుంటున్న కార్తీక్

కార్పొరేట్ల కోసమే జమిలి ఎన్నికలు

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-ఉలవపాడు:.కార్పొరేట్ల ప్రసన్నం కోసమే జమిలి ఎన్నికలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ మహాసభ(ఉలవపాడు వలేటివారిపాలెం మండలాలు) అక్టోబర్ 31వతేదీ ఉలవపాడు లోని ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంలో జరిగింది. ఈ సభకు అధ్యక్ష వర్గంగా మాదాల రమణయ్య, ఎస్.డి గౌస్ బాషా అధ్యక్షత వహించారు. మహాసభకు ప్రారంభ సూచికంగా ఆ పార్టీ జెండాను మండలకమిటీ సీనియర్ నాయకులు చిమటా.శ్రీనువాసులు ఆవిష్కరించారు. ఈ మహాసభ కు పరిశీలకులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం.రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు పాల్గొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు ఇటీవల మృతిచెందిన కామ్రేడ్ సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, నూతలపాటి నరసింహం వంటి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. మండల కమిటీ సభ్యులు గంజి శ్రీనివాసులు ఈ మూడేళ్ల కాలంలో మరణించిన అమరవీరులకు సంతాపం ప్రవేశపెట్టారు.

మహాసభను ప్రారంభిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో బీజేపీకి తగిన మెజారిటీ ఇవ్వలేదన్నారు.ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ఏర్పడినా ప్రభుత్వం, గత ఆర్థిక విధానాలనే ఈ ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తుందని విమర్శ చేశారు.కార్పొరేట్ల ప్రసన్నం కోసమే జమిలి ఎన్నికలంటూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందన్నారు. ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు సనాతన ధర్మం పేరుతో హిందూత్వ ఎజెండాను ప్రజలపై రుద్దుతుందన్నారు. ప్రజా ఉద్యమాలను, పౌర హక్కులను కాలరాసేందుకు కొత్త న్యాయ చట్టాలను తెచ్చిందన్నారు. రాజ్యాంగ సంస్థలను అడ్డంపెట్టుకుని ప్రాంతీయ పార్టీలను బెదిరిస్తూ, రాష్ట్రాల హక్కులను హరిస్తుందన్నారు. ప్రత్యేక హోదా విభజన హామీలను అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేస్తుందన్నారు. రాజధాని నిర్మాణానికి గ్రాంట్ ఇవ్వకుండా అప్పుతో సర్దుకోమం టుందని, తమ మద్దతుతో కేంద్రం నడుస్తున్నా విభజన హామీలు అమలు చేయించుటలో టిడిపి మెతక వైఖరి అవలంబిస్తుందన్నారు. నిధులను రాబట్టడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు.జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలపై సిపిఎం రాజీలేని ఉద్యమాలు నడిపిందని గుర్తు చేశారు. వ్యవసాయ చట్టాలను రద్దు చేయించడంలో జరిగిన ఉద్యమం లో సిపిఎం ముందు పీఠానఉందన్నారు. 42 రోజుల అంగన్వాడీ కార్మికుల పోరాటం అనేక విజయాలు సాధించింత దన్నారు. నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పాదయాత్రలు చేసిందన్నారు. గుడ్లూరు, కందుకూరు మండల కార్యదర్శులు జి.వి, గౌస్ సౌహార్ధ సందేశం ఇచ్చారు. అనంతరం ఉలవపాడు ప్రాంతీయ నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకుంది.

ఉలవపాడు ప్రాంతీయ నూతన కమిటీ కార్యదర్శిగా జీవీబీ కుమార్, మరో 10 మందిని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఎస్.డి.గౌస్ బాషా, పొట్లూరి రవి, గంజి శ్రీనివాసులు, కత్తి సుజాత, కొమరగిరి వెంకటేశ్వర్లు, ఏలూరి నాగార్జున, ఎస్ డి జహీర్, మాదాల రమణయ్య, దువ్వూరి జాన్, ఎం జక్రయ్య లను, ఆహ్వానితులుగా సిహెచ్ ఇందిరావతి, కే శేషమ్మ లను ఎన్నుకున్నారు. రానున్న కాలంలో ఈ తీర్మానాల అమలు కోసం కృషి చేయాలని మహాసభలో నిర్ణయించారు. ఈ మహాసభలో పరె భాస్కరరావు, గుండ్లతోటి.మాధవ మూర్తి, షేక్ సంధాని భాష, పోట్లూరి లక్ష్మయ్య, రోజా, పి మస్తానమ్మ, చిలకా శ్రీనివాసులు తోపాటు రెండు మండలాల పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

జీవీబీ కుమార్

పించన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లూరురూరల్

మండలంలోని ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఇప్పటివరకు 94 శాతం పంపిణీ చేశామని ఎంపిడిఒ తెలిపారు.కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇంకనూ కొనసాగిస్తూ 99 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేసే విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చివరి ఎకరాకూ సాగునీరందిస్తాం..

ప్రజాశక్తి-కావలి : చిట్ట చివరి ఎకరాకు కూడా సోమశిల ప్రాజెక్ట్ నుండి సాగునీరు అందించే బాధ్యత తాను తీసుకుంటానని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం సంగం హెడ్ రెగ్యులేటరీ నుండి కావలి కాలువకు రైతులతో కలిసి ఆనందడోలికల్లో సందడి వాతావరణంలో నీటిని విడుదల చేశారు. గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కావలి కాలువ రైతుల పాలిట వరం అని అన్నారు. మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరి నారాయణల సహకారంతో కావలి కాలువకు నీరు విడుదల చేస్తున్నామన్నారు. రైతుల కళ్ళలో ఆనందం నింపటానికి 135 నుండి 150 రోజుల వరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. సోమశిల జలాశయంలో 65 టిఎంసిల నీరు నిల్వ ఉండగా, రోజుకి 24వేల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుందని తెలిపారు. కావలి కాలువ కింద మేజర్, మైనర్ చెరువులకు ఆఖరి ఎకరా వరకు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే కావలి కాలువ పూడికతీతలకు రూ.4కోట్ల నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదని తెలిపారు. రామరాజ్యంలో చంద్రబాబు పాలన ఉందని, పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండబోతున్నారని తెలిపారు. త్వరలో డిఎం ఛానల్ పూర్తిచేసి, దగదర్తి, బోగోలు అన్ని చెరువులకు నీరు అందిస్తామన్నారు. రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని తెలిపారు. నరకాసుర వధ జరిగి ప్రజలంతా సంతోషంగా ఉండే దీపావళి రోజున నీటిని విడుదల చేస్తూ రైతుల కళ్ళలో ఆనందం చూస్తున్నానన్నారు. ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకష్ణ, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, సంగం నాయకులు, పెద్ద ఎత్తున నాయకులు, రైతులు, కార్యకర్తలున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : నవంబర్, డిసెంబర్‌లలో వచ్చే సీజనల్ వ్యాధులపై చిన్న పిల్లలు, పెద్దలు అప్రమత్తంగా ఉండాలని పసుపులేటి శేషయ్య పేర్కొన్నారు. బోగోలు బజార్ సెంటర్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పసుపులేటి శేషయ్య, బిజెపి మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు శ్రీవత్స చెస్ట్, చిల్డ్రన్స్ క్లినిక్, శ్రీ బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ బిట్రగుంట వారి సహకారంతో బోగోలు పంచాయతీ శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద ఉన్న బచ్చు అమర కళ్యాణ మండపంలో నవంబర్ 3 ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ కె.కళ్యాణి దగ్గు, జలుబు, ఉబ్బసం, ఆయాసం ఊపిరితిత్తులోని కేన్సర్, పొగ తాగే వారిలో వచ్చే నెమ్ము, గురక వంటి వ్యాధులను పరీక్షిస్తారని, చిన్నపిల్లలు పురిటి పిల్లల వైద్యులు డాక్టర్ కె.చిరంజీవి పిల్లలలో నెలలు తక్కువ, బరువు తక్కువ, ఆయాసం, ఫిట్స్, పురిటి పిల్లల్లో వచ్చే కామెర్లు వంటి వ్యాధుల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని బోగోలు మండలంలోని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బత్తల రవిచంద్ర, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు స్కిల్ ఉల్లాస్‌పై శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలోని స్త్రీ శక్తి భవన్‌లో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు స్కిల్ ఉల్లాస్ కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ అప్పాజీ శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమానికి మండల పరిధిలోని సచివాలయ సిబ్బంది, విఒఎలు హాజరు కావాలని కోరారు. ప్రతిఒక్కరూ సమయపాలన పాటించాలన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని 18 సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులను, అక్షరాస్యులుగా చేయడానికి ఉల్లాస్ (సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యసనపై అవగాహన) కార్యక్రమంపై 02.11.2024 శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామ ఆర్గనైజేషన్ సహాయకులకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఒ ప్రసన్నకుమారి పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి విలేజ్ ఆర్గనైజేషన్ సహాయకులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు చేపట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి సభ్యత్వం తీసుకోవడం ఒక వరం లాంటిదని అలాంటి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి ముందుకు నడపాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నివాస గృహంలో ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వంలో బీమా సౌకర్యం ఉంటుందని ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఆ కుటుంబానికి ఆదుకునే విధంగా ఉంటుందన్నారు. భారతదేశంలో పుట్టిన ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్తలకు ఇలాంటి సౌకర్యం కల్పించలేదని ఆయన స్పష్టం చేశారు. ఉదయగిరి మండల కమిటీ అధ్యక్షులు బయన్న మాట్లాడుతూ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పంచాయతీలలో టిడిపి నాయకులు అందరూ కలిసి 17 పంచాయతీలలో నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువగా సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. రూ.100 సభ్యత్వంతో ఆర్థిక భరోసా కుటుంబానికి అందుతుందని సభ్యత్వ కార్డుకు రెండు సంవత్సరాలు కాలం ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బల్లపు కొండలరావు పాల్గొన్నారు.

కేన్సర్ రహితమే లక్ష్యం

ప్రజాశక్తి-విడవలూరు : కోవూరు కేన్సర్ రహిత నియోజకవర్గంగా చేయాలన్నదే తన సంకల్పమని, ఆ లక్ష్య సాధనలో భాగంగానే ఉచిత వైద్య సదుపాయాలు లేని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో అత్యాధునిక కేన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నట్లు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. విడవలూరు మండల కేంద్రంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్న కేన్సర్ స్క్రీనింగ్ ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ ప్రశాంతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రాథమిక దశలో గుర్తించి సకాలంలో వైద్య చికిత్సలు చేయించుకుంటే కేన్సర్ నియంత్రించవచ్చన్నారు. కేన్సర్ ఉన్నట్టు నిర్ధారణ అయితే తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య సేవలు పొందొచ్చన్నారు. కేన్సర్ పరీక్షలు చేసే ప్రక్రియలో తమ సంపూర్ణ సహకారం అదిస్తున్న స్విమ్స్ వైద్యులు, టెక్నికల్ సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆంకాలజిస్ట్ డాక్టర్ హరిత, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డ్, వినీష్ రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కమిషనర్

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని 8వ వార్డులో దేవి సినిమా హాల్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల ప్రకారం మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ టిడిపి నాయకులతో కలిసి తులసి కోటను నిర్మించి, అందులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ ఆదేశానుసారం బ్లాక్స్పాట్ ప్రదేశాలు గుర్తించి, ఆ ప్రాంతంలో పారిశుధ్య పనులు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కావలిని ప్రథమ స్థానంలో నిలిచేటట్టు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఆయనవెంట టిడిపి నాయకులు అబ్దుల్ రహీం, పాదర్తి నాగరాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

శంకరమ్మకు ఎంఎల్ఎ నివాళులు

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని మనుబోలుపాడు గ్రామానికి చెందిన మేకల శంకరమ్మ మతి చెందిన విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి గురువారం మనుబోలుపాడులోని వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతికకాయాన్ని దర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్ : చెమిడిదపాడు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం కు వర్ధినేని కొండపనాయుడు రూ.3 లక్షలు విరాళం అందజేశారు. పలువురు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీశైలంకు ప్రత్యేక బస్ సదుపాయం

ప్రజాశక్తి-కావలి : కార్తీకమాసం సందర్భంగా కావలి నుండి శ్రీశైలంకు వెళ్లే భక్తుల కొరకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. టికెట్ ధర రూ.425 మాత్రమే అని, రద్దీ దృష్ట్యా భక్తులు తమ సీట్లను ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని, టికెట్ బుకింగ్ చేసుకోదలచిన వారు సర్వీస్ నెంబర్ : 7780 కోసం www.apsrtconline.inలో బుకింగ్ చేసుకోవాలని లేదా కావలి బస్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్‌లో బుకింగ్ చేసుకొనవచ్చని, 36 టిక్కెట్లు ఒకే బ్యాచ్‌లో ఉంటే వారికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయగలమని తెలిపారు. అవసరమైతే అదనంగా ఎన్ని బస్సులైనా నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని డిఎం శ్రీనివాసులు పేర్కొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలు అమలు

ఆత్మకూరులో మంత్రి ఆనం, కోవూరులో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి, కందుకూరులో ఇంటూరి ఉచిత సిలిండర్లు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గత ప్రభుత్వం చేసిన అప్పుల భారాన్ని మోస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణం అంబేద్కర్ నగర్లో పండగ వాతావరణంలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన మంత్రి ఆనం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేశారని మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీల అమలులో భాగంగా మరో అడుగు ముందుకేసి మహిళలకు ప్రతి ఏడాది ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం మిగిల్చిన రూ.11లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూ కూడా కోట్లాది రూపాయల ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టి మహిళలకు దీపావళి కానుక ప్రకటించిన మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రతి సంవత్సరం మూడు సిలిండర్లు ప్రభుత్వం ఉచితంగా అందిస్తామని, సిలిండర్ బుక్ చేసుకున్న 48 గంటల్లోగా వినియోగదారులు చెల్లించిన డబ్బులు మొత్తం వారి ఖాతాల్లో జమ చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరమణమ్మ, ఎంపిపి వేణుగోపాల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, కేత విజయభాస్కర్ రెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పులిమి శైలజారెడ్డి, ఐ.వి.రమణారెడ్డి, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

సిలిండర్‌ను అందజేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-కోవూరు : అక్కచెల్లెమ్మలకు ఉచిత సిలిండర్ల ఇవ్వడం ద్వారా చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు శ్రీకారం చుట్టారని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండల కార్యాలయ ఆవరణలో ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ప్రాణత్యాగం చేసి తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కోవూరు తహశీల్దార్ నిర్మలానంద బాబా, డిప్యూటీ తహశీల్దార్ నాజర్, ఎంపిడిఒ శ్రీహరి రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు మల్లారెడ్డి, ఎంపిపి తుమ్మల పార్వతి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిపి వెంకటరమణమ్మ, వేగూరు సర్పంచ్ అమరావతి, తిరుమూరు అశోక్ రెడ్డి, బాలరవి, చెరుకూరు మహేష్, లక్ష్మి నరసింహారెడ్డి, సాలూరి వెంకటేశ్వర్లు, అన్నెం వంశీకృష్ణ, జహంగీర్, జమీర్, ఫిరోజ్, నాగరెడ్డి, హరికుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో దీపం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కందుకూరు పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద శుక్రవారం సాయంత్రం దీపం 2.0 మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని, మహిళా సోదరులు సంతోషంగా ఉండాలని దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, ఘట్టమనేని హరిబాబు, తహశీల్దార్ షేక్ ఇక్బాల్, ఎంపీడీఓ రతన్న జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి మేయర్ పరామర్శ

ప్రజాశక్తి-చేజర్ల : లైంగిక వేధింపులకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన గిరిజన మహిళను శుక్రవారం నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజన మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడు మల్లినేని పెంచలనాయుడును వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కేసు ఉపసంహరించు కోవాలంటూ బాధితురాలిని బెదిరించిన తిరుపతి రెడ్డిపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

నాణ్యతలేని పదార్థాలపై ఫిర్యాదు

- స్పందించిన డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి-వరికుంటపాడు : నాణ్యతలేని తినుబండారాలపై చిన్నారులు అనేక రోగాల బారిన పడుతున్నారనే విషయాన్ని ఎపి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకట్‌మోహన్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన స్పందించి ఆయన కార్యాలయం నుంచి శుక్రవారం వెంకట్ మోహన్‌తో చరవాణి ద్వారా మాట్లాడారు. తినుబండారాలు ఎక్కడ దొరుకుతున్నాయి.. ఎలా చేస్తున్నారనే అంశంపై ఆరాతీశారు. దానికి ఆయన లోకల్‌గా తయారు చేస్తున్న తినుబండారాల గురించి వివరించారు. వెంటనే స్కూల్ సమీపంలో ఇలాంటి నాణ్యతలేని పదార్థాలు ఏర్పాటు చేసి చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారని చెప్పడం తో అలా విక్రయించిన వారికి లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, లైసెన్స్ లేకుండా విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే లాగా సంబంధిత అధికారులకు సూచించే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపినట్లు వెంకట్ మోహన్ తెలిపారు.

అపార్ నమోదులో ఉదయగిరి ఫస్ట్

ప్రజాశక్తి-ఉదయగిరి : అపార్ నమోదులో జిల్లాలో ఉదయగిరి మొదటి స్థానంలో నిలిచిందని ఎంఇఒ - 2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ అపార్ నమోదులో జిల్లాలో 38 మండలాలలో ఉదయగిరి మండలం 58.76 శాతంతో మొదటి స్థానం దక్కిందన్నారు. నెల్లూరు అర్బన్ 21.46 శాతంలో రూరల్ చివరి స్థానాల్లో నిలిచిందన్నారు. ఉదయగిరి మండలంలో 4462 మంది విద్యార్థులు ఉండగా 2617 విద్యార్థుల ఆపార్ నమోదు వివరాలు పూర్తి అయ్యాయ న్నారు. నెల్లూరు అర్బన్ 62711 విద్యార్థులకు గానూ 13456 శాతం విద్యార్థులు నమోదు చేసి చివరి దశలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఉదయగిరిని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేసిన హెచ్ఎంలకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా విద్యార్థుల నమోదు కార్యక్రమం నవంబర్ 25వ తేదీ లోపు పూర్తి చేయాల్సి ఉందని, ఇక 24 రోజులు మాత్రమే ఉందని, అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో జూనియర్ కాలేజీలు ప్రయివేటు ప్రతి ఒక్కరు ఈ అపార్‌ను పూర్తి చేయాలన్నారు. నమోదుపై ఎటువంటి సమస్య వచ్చిన ఎంఆర్‌సిలతో సంప్రదించాలన్నారు.

రైతులకు ఎరువులు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డు పరిధిలోని పొగాకు రైతులకు డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డి.సి.ఎం.ఎస్) ద్వారా 2024-2025 పంట కాలానికి పొగాకు బోర్డులో ఎరువులు కోసం ఇండింట్ ఇచ్చిన పొగాకు రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ మాట్లాడుతూ పొగాకు రైతులను క్రాఫ్ కమిటీ సమక్షంలో డి.సి.ఎం.ఎస్ నెల్లూరు ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా రైతులకు తక్కువ ధరలకు ఎరువులను సరఫరా చేస్తుందని, దాని వల్ల రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి అవసరమైన సమయంలో ఎరువులు పొందుతున్నారన్నారు. పొగాకు రైతుల సంక్షేమానికి కావాల్సిన అన్ని సదుపాయాలను పొగాకు బోర్డ్ కల్పిస్తుందని తెలియజేశారు. డిసిఎమ్ఎస్ బిజినెస్ మేనేజర్ వెంకటస్వామి మాట్లాడుతూ పొగాకు రైతులకు డిసిఎమ్ఎస్ ద్వారా ఎటువంటి లాభాలను ఆశించకుండా ప్రతి సంవత్సరం ఎరువులకు పొగాకు బోర్డు కాఫ్ కమిటి సహకారంలో తగిన సమయంలో సరఫరా చేస్తోందని, దానికి జిల్లా జాయింట్ కలెక్టరు కె.కార్తీక్ చాలా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కాఫ్ కమిటీ మెంబర్ సుబ్బారావు, పొగాకు బోర్డు సిబ్బంది, పొగాకు రైతులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి -నెల్లూరు : వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ను అందించా లని ఎక్కడ కూడా అంతరాయలు ఉండకూడదని తెలిపారు. అంతరాయం లేని విద్యుత్ సరఫరాను వినియోగదారులకు అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ప్రతి అధికారి పనిచేయాలని ఎస్ఇ వి విజయన్ తెలిపారు. శుక్రవారం విద్యుత్ భవన్ లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజినీర్స్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్‌తో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజినీర్స్ తిరుపతయ్య, నరసింహ రావు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశానికి గడువు పొడిగింపు

ప్రజాశక్తి-మర్రిపాడు

జవహర్ నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ వారి ఆదేశానుసారం కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2024 -25 సంవత్సరానికి 9వ, 11వ తరగతిలో ప్రవేశం కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ పి. పీతస్వామి తెలియజేశారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా గతంలో అక్టోబర్ 30వ తేదీ నుండి నవంబర్ 9వ తేదీ వరకు పొడిగించడం జరిగింది. దరఖాస్తులను చేసుకోవాలనుకునే 9వ తరగతి విద్యార్థులు https://cbseitms. nic. In/2024/ nvsix, 11వ తరగతి విద్యార్థులు https// cbseitms.nic.in/2024/nvsix - 11దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం ఫోన్ 9963911849, 96300429938 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

నేడు గౌతమ్‌రెడ్డి జయంతి

ప్రజాశక్తి-మర్రిపాడు

మాజీ మంత్రి దివంగత మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి స్వగ్రామం బ్రాహ్మణపల్లిలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు జరుగుతుందని వారు తెలిపారు. మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

చెరువు కట్ట తొలగిస్తే ఊరుకోం..

- రోడ్డు నిర్మాణం పేరుతో చెరువు కట్ట జోలికి వెళ్లొద్దు..
- అధికారుల తీరుపై సిరిపురం గ్రామ రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి-కావలి

రోడ్డు నిర్మాణం పేరుతో చెరువు కట్టను తొలగిస్తే సహించేది లేదని కావలి రూరల్ మండలంలోని సిరిపురం గ్రామ రైతులు హెచ్చరించారు. సిరిపురం గ్రామానికి బిటిరోడ్డు మంజూరైన నేపథ్యంలో రోడ్డు నిర్మాణం కోసం అధికారులు చెరువు కట్ట మట్టిని తొలగించడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే... కావలి పరిధిలోని లింగ సముద్రం ప్రధాన రహదారి నుండి సిరిపురం గ్రామానికి వెళ్లే రోడ్డును తారు రోడ్డుగా మార్చే పనులు జరుగుతున్నాయి. ప్రధాన రహదారి నుండి సిరిపురం మీదుగా చలంచర్ల గ్రామం వరకు 6కిలో మీటర్ల మేర 7.5 మీటర్ల వెడల్పుతో తారురోడ్డు వేసేందుకు ఎఎంసి నిధులు రూ.2.75 కోట్లు నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. రోడ్డు పక్కన చెరువు కట్ట ఉంది. అయితే అధికారులు చెరువు కట్టను కొంతమేర తొలగించి రోడ్డు నిర్మాణం చేయడాన్ని సిరిపురం గ్రామ రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చెరువు కట్టను తొలగిస్తే భవిష్యత్తులో వర్షాలు ఎక్కువగా వచ్చి కట్ట బలహీనపడి తెగిపోయే ప్రమాదం ఉందన్నారు. కట్ట క్రింద కూడా నీరు ఊట వచ్చి పక్కనే ఉన్నపంటపొలాలు కూడా పాడవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు వెడల్పు కోసం అధికారులు చెబుతున్న 7.5 మీటర్లు కట్టవైపు కాకుండా రోడ్డు కివతల వైపు ఉన్న శివాయి భూములను ఉపయోగించుకోవాలని రైతులు సూచిస్తున్నారు. చెరువు కట్టవైపు తొలగించిన మట్టిని తిరిగి పోసి, చెరువు కట్టను పటిష్ట పరచాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని సిరిపురం గ్రామ రైతులు హెచ్చరిస్తున్నారు.

చెరువు కట్ట తవ్వుతున్న దృశ్యం

రైతులెవరూ తమను కలవలేదు : ఎఇఇ లక్ష్మీనారాయణ : సిరిపురం బిటిరోడ్డు నిర్మాణానికి చెరువు కట్టను కొంతమేర తొలగించాల్సి వస్తోంది. దానిపై సదరు గ్రామ రైతులెవరూ తమను కలవలేదని పంచాయతీ రాజ్ ప్రాజెక్టు వర్క్స్ ఎఇఇ ఎన్.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. రైతులు చెబుతున్నట్లుగా రోడ్డు నిర్మాణ వెడల్పు కోసం శివాయి భూములను వినియోగించుకునేందుకు రోడ్డుకు, పొలాలకు మధ్యలో పంట కాలువ కూడా ఉందన్నారు. పంట కాలువను తొలగించకూడదన్న ఉద్దేశంతోనే తాము చెరువు కట్ట మట్టిని కొంతమేర తొలగిస్తున్నట్లు తెలిపారు. దానిపై రైతులకు ఏమైనా అభ్యంతరాలుంటే జలవనరుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అప్పుడు ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన భూమిలోనే తాము రోడ్డు నిర్మాణం చేస్తామని ఎ.ఇ.ఇ. లక్ష్మీనారాయణ శుక్రవారం 'ప్రజాశక్తి'కి వివరించారు.

సంక్షేమ బోర్డు రక్షణకు పోరాడాలి

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-అనంతసాగరం : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకు పోరాడాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అనంతసాగరం మండల కార్యదర్శి మీరా మొహిద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక హామీ అమలు కోసం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పోరాడిం దని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి వెల్ఫేర్ బోర్డు సాధించుకు న్నారని, ఆ వెల్ఫేర్ బోర్డు నుండి కార్మికులకు సుమారు 11 రకాల స్కీములు కార్మికులకు అందుతున్నాయని, అందులో ప్రభుత్వం తన పని నుండి తప్పుకోవడానికి ప్రయత్నం చేస్తుందని, వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం, 1976 వలస కార్మికుల చట్టాలను రాష్ట్ర వెల్ఫేర్ బోర్డును రక్షించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో నియమించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బోర్డు నిధులు దుబారా కాకుండా ఖర్చు చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికుడికి వెల్ఫేర్ బోర్డు ద్వారా రూ.10వేలు పెన్షన్ఇవ్వాలని, ప్రమాద మరణం రూ.10 లక్షలు, సాధారణ మరణం రూ.5 లక్షలకు పెంచాలని, ప్రసూతి, వివాహ కానుక రూ.లక్షకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కరీముల్లా, సర్దార్, సుభాని, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ఊహించని రీతిలో పంచాయతీ వేలం

ప్రజాశక్తి-ఉదయగిరి : పంచాయతీ ఆదాయ వనరుల కోసం ఉదయగిరి గ్రామ పంచాయతీలో వివిధ రకాల వేలం పాట రూ.10 లక్షల 12వేలకు ఊహించని రీతిలో పంచాయతీ ఆదాయం వేలం నిర్వహించారు. శుక్రవారం స్థానిక బిట్ -1 పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ షేక్.ముర్తుజా హుస్సేన్ పంచాయతీ కార్యదర్శి కరిముల్లా, వేలం పాటలు నిర్వహించారు. రూ.15వేల నుంచి మొదలైన వేలంపాట పది లక్షల 12 వేల రూపాయలకు ముగిసింది. పదిలక్షల 12 వేల రూపాయలకు షేక్ ఖలీద్ దక్కించుకున్నట్లు పంచాయతీ ఇఒ షేక్ కరిముల్లా తెలిపారు. ఎన్నడూ లేని విధంగా వేలం రూ.10లక్షలకు వెళ్లడం కొసమెరుపుగా మారింది.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - నెల్లూరు

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీను నెర వేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ప్రయాణం సాగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని దీన్ దయాళ్ నగర్ లో డా ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ సూర్య తేజ, నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : జీవిత చరమాంక దశలో వృద్ధులైన అవ్వాతాతలకు ఆర్థికభరోసా కల్పించాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో రూ.3వేలున్న పెన్షన్ మొత్తాన్ని రూ.4వేలకు పెంచారని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, ఇన్‌ఛార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు ఓగు నాగేశ్వరరావు, కొల్ల వెంకయ్య, సమాధి శ్రీనివాసులు, రాధాకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఎన్‌టిఆర్ పెన్షన్ పేదలపై భరోసాగా నిలుస్తుందని నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుచ్చి నగరపంచాయితీ పలు వార్డుల్లో ఆయన శుక్రవారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను మినగళ్లు, రేవూరు సచివాలయాల పరిధిలో లబ్ధిదారులకు ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పంపిణీ చేశారు. మండలంలో 6161 లబ్ధిదారులు ఒడగా రూ.2కోట్ల63లక్షల 68వేలను పంపిణీ చేశామని ఎంపిడిఒ తెలిపారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని 17 గ్రామ సచివాలయాల పరిధిలో సామాజిక ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను 92శాతం పంపిణీ జరిగిందని ఎంపిడిఒ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. 6191 లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని కోవూరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సీనియర్ టిడిపి నాయకులు నాటకరాణి సీనయ్య, నాటక రాణి రంగయ్య ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ లక్ష్మీప్రసన్న పెన్షన్‌దారులకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

చెరువులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి, సీతారామ పురం, వరికుంటపాడు మండలాల్లోని గ్రామ కొలను, చెరువులను ఇరిగేషన్ శాఖ ఇఇ ఆర్.వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగి ఉన్న ఉదయగిరి, చిన్నాగంపల్లి ట్యాంక్‌బండ్‌లు తిరిగి పున:ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే మండలంలోని కృష్ణంపల్లి, ఇసుకపల్లి చెరువులు జైకా నిధులతో ఆధునీకరణ పనులు ప్రారంభించామన్నారు. జరగబోయే నీటి సంఘాల ఎన్నికలు రైతులకు ఇబ్బందుల్లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. డిఇ చంద్రమౌళి, జెఇ వేణు, సురేష్ పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి : తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని తెలుగు వారంతా ఒక రాష్ట్రం కింద ఉండాలని తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన వ్యక్తి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ట్రంకు రోడ్డులోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కావలి ఆర్యవైశ్య అధ్యక్షులు తటవర్తి రమేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరివీధి ప్రసాద్, అర్షియా బేగం, కోట రమేష్, తటవర్తి వాసు, ఆర్యవైశ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం శ్రీపొట్టి శ్రీరాములు అమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేశారని తహశీల్దార్ జి స్వర్ణ, సిఐ మంగారావు పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బస్టాండు సెంటర్లోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి శుక్రవారం నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండల కొండ బిట్రగుంట గ్రామంలోని ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మండల విద్యాధికారి పి.ఎల్.నరసింహా రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రసాదరావు, సహోపాధ్యాయుని డి.విజిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి డిప్యూటీ తహశీల్దార్ షాజియా ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాల సైతం తృణప్రాయంగా త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆర్ఐ సురేంద్ర, విఆర్ఒలు జాఫర్, మాలకొండయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని అనంతసాగరం శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం-1లో 68వ ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ దివానపు నారాయణరావు, సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ బొమ్మిశ్ల మురళి, విఆర్ఒ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చి నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది, కార్మికు లు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన ప్రాణత్యాగం ఫలితంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైందని వెల్లడించారు.

BEFORE HON'BLE FAMILY COURT JUDGE : NELLORE
F.C.O.P.No.39/2024

Ravala Chaitanya Goud - Petitoner
Vs
Ravala Narmada @ Mallala Narmada - Respondent

Notice

Ravala Narmada @ Mallala Narmada, W/o **Ravala Chaitanya Goud,** D/o Mallala Venkaiah, House No.27, 1st Cross, Puneeth Rajkumar Road, Chamundeswari Layout, Rachenahalli, Bangalore-560066, Karnataka State. at present residing at : Papireddy palem Village, T.P.Gudur Mandalam, SPSR Nellore District

పై నెంబరున పిటిషనరు మీ నుండి విడాకులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే04-11-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఈదూరు భాస్కరయ్య, ఎం.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు
సెల్ : **9440202889**

డాక్యుమెంట్ పోయినది

కంచర్ల రమాధర్ నాయుడు అనునాకు చెందిన కావలి మండలం, గౌరవరం గ్రామంలోని పొలం తాలూకు ఒరిజినల్ రిజిస్టర్డ్ **డాక్యుమెంట్ నెం. 771/2016** పోయినది. నా అత్తగారి ఊరు జలదంకి మండలం గట్టుపల్లి చింతల పాలెంలో **తే.19-10-2024ది.**న పొలంలోకి వెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ఒరిజినల్ డాకుమెంట్ జారీ ఎక్కడో పడి పోయినది. దొరికిన వారు నాకు చేర్చగలరు.

ఇట్లు,
కంచర్ల రమాధర్ నాయుడు,
సెల్: **9749955868**

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
O.S.No.593/2019

పోతుల రవిచంద్రారెడ్డి, తండ్రి **రామ సుబ్బారెడ్డి,** వయస్సు 39 సంllలు, హిందూ, వ్యాపారం, సాకిన్ డి.నెం.5/554, అప్‌స్టెయిర్స్, చౌడమ్మ గుడి ఎదురుగ, విజయనగరం వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. - వాది
Vs
నారె హరిష్ కుమార్ రెడ్డి, తండ్రి **నారె సుధాకర్ రెడ్డి,** వయస్సు 40 సంllలు, హిందూ, వ్యాపారం, సాకిన్ బాలాజీనగర్, నెల్లూరు సిటీ, ప్రస్తుతం సాకిన్ డి.నెం. 16-10-18, టి.డి.పి. పార్టీ ఆఫీసు ఎదురుగ, శ్రీహరి రెడ్డి నగర్, మిని బైపాస్ రోడ్డు, నెల్లూరు సిటీ, నెల్లూరు జిల్లా. - ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

పై నెంబరు దావాను వాది దావా మొత్తం **రూ.7,31,333/-లు** (అక్షరాల ఏడు లక్షల ముప్పై ఒక్క వెయ్యి మూడు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రము) రాబట్టుకొనుటకుగాను ప్రతివాది అయిన నీపైన దాఖలు చేసియున్నాడు. అట్టి దావా **తే 05-11-2024** దిన వాయిదా ఉంటున్నది. పై దావాలో నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల **తే05-11-2024 దిన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు యందు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట నీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: **05-11-2024**

ఎల్.గంగి రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, ప్రొద్దుటూరు